క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎంపీపీ

విజయనగరం రూరల్: మండలంలోని జొన్నవలస గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీపీ మామిడి అప్పలనాయుడు మంగళవారం ప్రారంభించారు. వేసవి దృష్ట్యా బాటసారుల దాహార్తిని తీర్చేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులైన జెడ్పీటీసీ కెల్ల శ్రీనివాసరావు, సర్పంచ్ కంది రమాదేవి సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుంటారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అందరికీ మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్రోతు నారాయణ, పార్టీ సీనియర్ నాయకులు కంది గణపతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

డెంకాడ: మండలంలోని మోపాడ గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కును లబ్ధిదారులకు నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అందజేశారు. భోగాపురం మండలంలోని రాజపులోవ సచివాలయం వలంటీర్ రౌతు పైడిలక్ష్మి భర్త రాము తలలో రక్తనాళాలు గడ్డకట్టడంతో ఆపరేషన్ చేయించుకున్నారు. వారికి సీఎం రిలీఫ్ ఫండ్‌ను రూ.4లక్షల 50వేల మంజూరు కావడంతో చెక్కును ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు వారికి అందజేశారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

భోగాపురం: ప్రతి విద్యార్థి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ శ్యామ్‌ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. మండలంలోని చెరుకుపల్లి అవంతి ఇంజినీరింగ్ కళాశాలలోని విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎన్నికల విధి విధానాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తు తరాలను మార్చగలిగే ఓటును 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలన్నారు. ఓటు వేయడం మన బాధ్యత కర్తవ్యంగా భావించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల అధికారి సత్యనారాయణమూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరావు, వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పేదలు మేలు కోరే ప్రభుత్వం

భోగాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదల మేలును మాత్రమే కోరుకుంటుందని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కొండ్రాజుపాలెం గ్రామానికి చెందిన మైలిపల్లి పెద్దయ్య, పావని దంపతులు ఇటీవల కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వైఎస్సార్ బీమా ద్వారా మంజూరైన రూ.2 లక్షల చెక్కును మంగళవారం జెడ్పీ చైర్మన్ కరుమజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు వారి కుటుంబ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్, మత్స్యశాఖ డైరెక్టర్లు ఉప్పాడ శివారెడ్డి, మైలిపల్లి నరసింహులు, పడాల భానుప్రకాశ్, పడాల శ్రీనివాసరావు, సుందర హరీష్, నడుపూరి సత్యనారాయణనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



వీధి విక్రయదారులకు అవగాహన కల్పిస్తున్న నగర కమిషనర్

విజయనగరం: ప్రధాన రహదారుల్లో పారిశుద్ధ్యానికి విఘాతం కలగకుండా వీధి విక్రయదారులు ఎవరు ప్రాంతాలను వారే పరిశుభ్రపరుచుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ యం.మల్లయ్యనాయుడు సూచించారు. మంగళవారం ఉదయం నగరంలోని పలు ప్రధాన రహదారులను ఆయన పరిశీలించారు. పారిశుద్ధ్య ప్రక్రియ ఏ విధంగా ఉందో గమనించారు. కొన్నిచోట్ల వీధి విక్రయదారులు చెత్తా చెదారాలను వేయడాన్ని గమనించి పరిస్థితిలో మార్పు తీసుకురావాలని అక్కడున్న పారిశుద్ధ్య పర్యవేక్షకులకు, సిబ్బందికి ఆదేశించారు. అలాగే వీధి విక్రయదారులకు అవగాహన కల్పించి విక్రయ ప్రాంతాలలో పరిశుభ్రత వాతావరణం నెలకొనే విధంగా స్వీయ పరిశుభ్రత విధానాన్ని పాటించవలసిందిగా సూచించారు. అనంతరం పాలాస్పత్రిలో ఉన్న మస్టర్ పాయింట్‌కి వెళ్లి సిబ్బంది రిజిస్టర్లను పరిశీలించారు. అందరి సహకారంతో నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు.

మహిళాభ్యున్నతికి సీఎం జగన్ పెద్దపీట

- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలకు చెక్కు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే అప్పలనాయుడు, ప్రజాప్రతినిధులు

భోగాపురం: మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని రావివలస గ్రామ సచివాలయం ఆవరణలో ఐటీబీ బ్యాంకు ద్వారా మంజూరైన రూ.1.64 కోట్ల చెక్కును మంగళవారం సర్పంచ్ ఉప్పాడ శివారెడ్డి అధ్వర్యంలో డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పుల వల్ల విద్యా రంగం దేశంలోనే మొదటి స్థానానికి ఎగబాకిందని, పేదరికం తగ్గిందని వివరించారు. అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, విద్యా దీవెన, వసతి దీవెన, రైతు భరోసా, వాహనమిత్ర, కాపు నేస్తం, జగనన్న చేదోడు వంటి తదితర పథకాలను అమలు ద్వారా పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పసుపు కుంకుమ అంటూ మహిళలను ప్రలోభ పెట్టడానికి చూడగా గత ఎన్నికల్లో మహిళలు తగిన బుద్ధి చెప్పి చంద్రబాబును గద్దె దింపారని గుర్తు చేశారు. నిత్యం మోసం చేసే చంద్రబాబును నమ్మ వద్దని, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు మహిళలందరూ అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, పడాల భానుప్రకాశ్, పడాల శ్రీనివాసరావు, సుందర హరీష్, నడుపూరి సత్యనారాయణనాయుడు, ఏరియా కోఆర్డినేటర్ రాజ్‌కుమార్, ఎమ్మార్వో శ్యామ్‌ప్రసాద్, ఎంపీడీఓ చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- మండల సమావేశంలో ఎంపీపీ సుధారాణి



సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ సుధారాణి

నెల్లిమర్ల: గ్రామాల్లో అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపీపీ అంబళ్ల సుధారాణి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిల సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో శతశాతం మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఎంపీపీ అంబళ్ల సుధారాణి చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలల్లో టోఫెల్ బోధన

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు టోఫెల్ బోధన అందిస్తున్నట్లు ఎంఈఓలు సూర్యనారాయణ మూర్తి, విజయ్‌కుమార్ సమావేశంలో వెల్లడించారు. బ్లాక్ బోర్డుల స్థానంలో డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే బైజ్యూస్ ట్యాబ్‌లను 8వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశామన్నారు. నాడు – నేడు పనులకు సంబంధించి సచివాలయ ఏఈ స్పందించడం లేదని సతివాడ సర్పంచ్ రేవల్ల శ్రీనివాసరావు ఎంపీపీ దృష్టికి తీసుకొచ్చారు. నాడు – నేడు పనులకు సిమెంట్ కావాలని గుషిణి ఎంపీటీసీ సభ్యురాలు స్వాతి కోరారు. వెటర్నరీ అసిస్టెంట్ సక్రమంగా స్పందించడం లేదని ఆమె ఫిర్యాదు చేశారు. మండలంలో జల జీవన్ మిషన్ పనులు చురుగ్గా జరుగుతున్నట్టు గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ రామారావు, తహసీల్దార్ డి.ధర్మరాజు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేద్దాం

- సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించాలి
- జొన్నవలసలో వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశం



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అప్పలనాయుడు

విజయనగరం రూరల్: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతీ కార్యకర్త సమాయత్తం కావాలని విజయనగరం ఆ పార్టీ అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని జొన్నవలస గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారన్నారు. అవినీతి రహితంగా, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజల గడప వద్దకే సేవలు, సంక్షేమం అందించిన ఘనత దేశ చరిత్రలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. వైఎస్సార్ పింఛను కానుక, విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు, అందరికీ ఇళ్లు పథకం, జగనన్న చేయూత, వైఎస్సార్ ఆసరా, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం, జగనన్న ఆరోగ్య సురక్ష, రైతుభరోసా ఇలా చెప్పుకుంటే ప్రజా సంక్షేమానికి కృషి చేసిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. విజయనగరం ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నాలుగున్నరేళ్లలో నియోజకవర్గ అభివృద్ధి చేసిన కృషిని ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. జెడ్పీటీసీ సభ్యులు కెల్ల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ కర్రోతు నారాయణ, మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత



బహుమతులు సాధించిన విజేతలు

విజయనగరం ఫూల్‌బాగ్: ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన ప్రజ్ఞావికాసం పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి స్థానిక జెడ్పీ కార్యాలయంలో మంగళవారం బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వన్ టౌన్ సీఐ వెంకటరావు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఈశ్వరరావు, జీవీకె జిల్లా కన్వీనర్ శ్రీను హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని కోరారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి అభినందనలు తెలియజేశారు. దీనిలో భాగంగా జిల్లా ప్రథమ బహుమతి వై.కృష్ణవర్ధన్ (రవీంద్ర భారతి స్కూల్, ఎస్.కోట)కి మెమొంటోతో పాటు రూ.5వేలు నగదు బహుమతి, జిల్లా ద్వితీయ బహుమతి ఎం.ఆశా దీపిక (నారాయణ ఒలంపియాడ్, విజయనగరం)కు మెమొంటోతో పాటు రూ.3వేలు నగదు బహుమతి, జిల్లా తృతీయ బహుమతిగా పి.సౌభాగ్య (గవర్నమెంట్ బాలికల హైస్కూల్, నెలిమర్ల)కు మెమొంటోతో పాటు రూ.2వేలు నగదు బహుమతిని అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.రాము, సిహెచ్.వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శులు పి.రమేష్, ఎస్.సోమేశ్, కె.రమేష్, జిల్లా కమిటీ నాయకులు రాజు, వంశీ, డేవిడ్, మణి, సంధ్య, అంజలి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా సీఎం జగన్

- ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు



మొయిదలో బాధితురాలికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ పెనుమత్స

నెల్లిమర్ల రూరల్: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. మండలంలోని మొయిద ఆయన స్వగృహంలో.. ఇటీవల రహదారి ప్రమాదంలో మృతి చెందిన శీర వెంకట్రావు కుటుంబ సభ్యులకు రూ.2.20 లక్షలు విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ... ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొనే వారు, ప్రమాదాల్లో మృత్యువాత పడిన నిరుపేద కుటుంబాలకు అనే రూపాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నిధులను మంజూరు చేస్తున్నారన్నారు. బాధిత కుటుంబ సభ్యులు సీఎం జగన్‌కు, ఎమ్మెల్సీకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పెనుమత్స సంతోష్ బాబు, సర్పంచ్ అట్టాడ కృష్ణ, వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ నాయకుడు ధవళ లక్ష్మణరావు, గ్రామ పెద్దలు వై.కృష్ణ, శంకరరావు పాల్గొన్నారు.

ఆధునిక శాస్త్ర సాంకేతికత మానవాళి నేత్రాలపై ప్రభావం

- ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ రమణి



నేత్ర పరికరాల గదిని ప్రారంభిస్తున్న ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణి

విజయనగరం ఫోర్ట్: ఆధునిక శాస్త్ర సాంకేతికత పెరుగుతూ దీని ప్రభావం మానవాళి నేత్రాలపై ఎంతో దుష్ప్రభావం చూపిస్తుందని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ పీఏ రమణి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి కంటి విభాగానికి ప్రభుత్వం సరఫరా చేసిన ఆటోరిఫ్రాక్టోమీటర్, ఇన్‌డైరెక్ట్ ఆఫ్తాల్మాస్కోప్, సైస్ ఆప్టోపోర్ అప్లినేషన్ టోనో మీటర్, విజువల్ ఫీల్డ్స్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వజన ఆస్పత్రి కంటి విభాగంలో మెరుగైన సేవలు అందిస్తున్నారని చెప్పారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యున్ని సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచించారు. నేత్రదానంపై కూడా ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. కార్యక్రమంలో కంటి విభాగం హెచ్ఓడీ డాక్టర్ బి.శివప్రసాద్, ఆర్ఎంఓ డాక్టర్ సురేష్‌బాబు, ఎస్పీఎం విభాగం ప్రొఫెసర్ డాక్టర్ సంబంగి అప్పలనాయుడు, డాక్టర్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు భేష్

- నగర మేయర్ విజయలక్ష్మి

విజయనగరం: ప్రజారోగ్యాన్ని కాపాడుతున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువరానివని నగర మేయర్ విజయలక్ష్మి అన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్, రెగ్యులరైజ్ కార్మికులకు వస్త్రాలను మంగళవారం పంపిణీ చేశారు. మహిళలు ఒక్కొక్కరికి మూడు చీరలు, జాకెట్లు, తువ్వాళ్లను, పురుషులకు మూడు జతల ఏకరూప దుస్తులు, మూడు తువ్వాళ్లను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న 622 మంది పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి ఏడాది వలె ఈ సారి కూడా దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం అటెండర్లకు కూడా ఏకరూప దుస్తులు అందించామన్నారు. ప్రతి రోజు నగర పరిశుభ్రతకు పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, సహాయ కమిషనర్ తిరుమలరావు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, కార్పొరేటర్లు కంటుభుక్త తవిటి రాజు, నడిపిల్లి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు

డెంకాడ: భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని మండలంలోని డెంకాడ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. విష్ణు సహస్ర నామస్తోత్ర పారాయణ, శ్రీ వాసుదేవస్వామికి అష్టోత్తర నామార్చాన జరిగింది. భక్తులు పాల్గొని పూజలు చేశారు.

భీష్మ ఏకాదశి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు

పూసపాటిరేగ : మండలంలోని కోనాడ ఉమారామలింగేశ్వర దేవాలయంలో భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ పండితులు వాడ్రేవు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో భక్తులు గోత్రనామాలతో స్వామివారికి పంచామృతాలుతో అభిషేకం చేశారు. తులసీ దళాలతో వివిధ రకాల పుష్పాలతో అర్చన చేసి ధూప దీప నైవేద్యములు నీరాజన మంత్ర పుష్పములు స్వామి వారికి విశేషంగా సమర్పించారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కోలగట్ల హయాంలో మారిన నగర రూపురేఖలు



గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన మంత్రి బొత్ససత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

- రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ
- ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ జంక్షన్‌లో గాంధీ విగ్రహావిష్కరణ
- 14వ డివిజన్‌లో రూ.24 లక్షలతో అదనపు తరగతి గదుల ప్రారంభం
- కార్పొరేషన్ పరిధిలో ప్రారంభోత్సవాల సందడి



కొత్తపేట కుమ్మరివీధిలో పాఠశాల శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బొత్ససత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్లవీరభద్రస్వామి

విజయనగరం: నగరం నడిబొడ్డున ఉన్న ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమం మంగళవారం కన్నుల పండువగా సాగింది. అంతకు ముందు నగరంలోని కొత్తపేట కుమ్మరివీధిలో ఉన్న స్వామి వివేకానంద కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో రెండో విడత నాడు – నేడు కింద మంజూరైన రూ.24 లక్షలతో నిర్మించిన నూతన అదనపు తరగతి గదులను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణతో పాటూ ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి చిన వెంకట అప్పలనాయుడు, కలెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రకటించిన హామీలు సక్రమంగా అమలవుతున్నాయా? లేదా? అన్న విషయంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు సమాధానమిస్తూ స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి, కార్పొరేటర్ శెట్టివీరవెంకట రాజేశ్వరరావు కృషితో గతం వరకూ ఐదో తరగతి వరకే పరిమితమైన పాఠశాల నేడు ఏడో తరగతి వరకూ పునరుద్ధరించుకోగలిగామన్నారు. అనంతరం విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కృషితో విజయనగరం రూపురేఖలు మారాయన్నారు. నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని కితాబునిచ్చారు. కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ విజయనగరాన్ని రాష్ట్రంలోని వివిధ నగరాలతో ధీటుగా ఎంతగానో అభివృద్ధి చేశామని, ప్రజలందరూ గమనించాలని కోరారు. డిప్యూటీ మేయర్‌లు కోలగట్ల శ్రావణి, ముచ్చు లయ యాద వ్, ఫ్లోర్ లీడర్ శెట్టి వీరవెంకట రాజేశ్వరరావు, నగర పార్టీ అధ్యక్షుడు ఆశపు వేణు, స్థానిక కార్పొరేటర్‌లు, కార్పొరేషన్ కమిషనర్ ఎమ్.మల్లయ్యనాయుడు, అసిస్టెంట్ కమిషనర్ తిరుమలరావు, పలు డివిజన్‌లకు చెందిన కార్పొరేటర్లు, వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వలంటీర్ల పాత్ర ఎనలేనిది

- ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స



వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ సురేష్‌బాబు

నెల్లిమర్ల: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించడంలో వలంటీర్ల పాత్ర ఎనలేనిదని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు కొనియాడారు. నెల్లిమర్ల మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన వలంటీర్ల సత్కార కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వలంటీర్లను ఉద్దేశించి వారు మాట్లాడుతూ కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో వారు చేసిన సేవలు నిరూపమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని సేవలందించి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. నియోజకవర్గానికి చెందిన టీడీపీ, జనసేన పార్టీ నాయకుల మీద ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు. స్థానిక యువతకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, సాఫ్ట్‌వేర్ కంపెనీ పెట్టిన జనసేన పార్టీ నాయకురాలు లోకం మాధవి ఆ హామీని తుంగలోకి తొక్కారని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ నగర పంచాయతీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, ఏఎంసీ చైర్‌పర్సన్ చిక్కాల అరుణకుమారి, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, వైసీపీ మండల శాఖ అధ్యక్షుడు చనమల్లు వెంకటరమణ, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు నౌపడ శ్రీనివాసరావు, రేగాన శ్రీనివాసరావు, మద్దిల వాసు, జానా ప్రసాద్, జేసీఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు కారుకొండ హరీష్, కమిషనర్ విశ్వేశ్వరరావు , ఎంపీడీఓ జి.రామారావు, తహసీల్దార్ డి.ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జొన్నాడ పైడితల్లమ్మ జాతర

- అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బడ్డుకొండ



జొన్నాడ పైడితల్లి అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, పద్మావతి దంపతులు

డెంకాడ: కోర్కెలు తీర్చే కల్పవల్లి జొన్నాడ పైడితల్లి అమ్మవారి జాతర మంగళవారం ఘనంగా జరిగింది. తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు తీర్చుకున్నారు. డెంకాడ మండలంతో పాటు విజయనగరం, విశాఖ జిల్లా పద్మనాభం మండలాల్లోని వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మను దర్శించుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు విజయనగరం – విశాఖ జాతీయ రహదారికి ఆనుకుని ఆలయం ఉండటం వలన ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

జొన్నాడ పైడితల్లి అమ్మవారిని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, పద్మావతి దంపతులు దర్శించుకుని, పూజలు చేశారు. వారి వెంట జొన్నాడ సర్పంచ్ దంపతులు కోరాడ రమణి, కోటినాయుడు, ఎంపీటీసీ త్రిపుగిరి దేవి దంపతులు తదితరులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

మొక్కజొన్న సాగుపై రైతులు అప్రమత్తం



మొక్కజొన్న సాగులో సస్యరక్షణపై రైతులతో మాట్లాడుతున్న జేడీ

పూసపాటిరేగ : మొక్కజొన్న సాగును కత్తెర పురుగు ఆశిస్తున్నందున రైతులు అప్రమత్తంగా వుండాలని వ్యవసాయ శాఖ జేడీ వి.తారకరామారావు అన్నారు. మండలంలోని కుమిలి గ్రామంలో మొక్కజొన్న సాగును మంగళవారం పరిశీలించారు. సాగుకు కత్తెర పురుగు ఆశించడంతో పరిశీలన చేసి సస్య రక్షణపై రైతులకు అవగాహన చేశారు. అనంతరం కుమిలి గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసి రైతులకు అవగాహన చేశారు. గ్రామంలో పీఎం కిసాన్, పంట నమోదు కార్యక్రమంపై రైతులకు తెలియజేశారు. ఈ నెల 21వ తేదీలోగా ఈకేవైసీ పెండింగులో వున్న రైతులు చేసుకోవాలి అన్నారు. పంట నమోదు ఈకేవైసీని ఈ నెల 23వ తేదీలోగా చేసుకోవాలి అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎ.డి నాగభూషణరావు, మండల వ్యవసాయ అధికారి కె.నీలిమ, వ్యవసాయ శాఖ సహాయకులు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

డెంకాడ: నానో యూరియా వాడటం వలన రైతులకు పంట సాగు ఖర్చు తగ్గుతుందని, అన్ని విధాలుగా మేలుగా ఉంటుందని జిల్లా వ్యవసాయాధికారి టీవీ రామారావు అన్నారు. మండలంలోని చొల్లంగిపేట గ్రామంలో జీరోటిల్లేజ్ విధానంలో సాగు చేసిన మొక్కజొన్న పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి రామారావు మాట్లాడుతూ నానో యూరియా వాడటం వలన ఎరువుల కొనుగోలు ఖర్చుతో పాటు రవాణా ఖర్చు తగ్గుతుందని వివరించారు. మామూలు యూరియా వాడేటప్పుడు అది 50శాతం మాత్రమే మొక్కకు ఉపయోగపడుతుందన్నారు. ఆదే నానో యూరియా వినియోగం వలన వందశాతం మొక్కకు అందుతుందన్నారు. ఏట పూడి నిర్మల, ఏఈఓ ఎం.ప్రశాంతి, రైతులు పాల్గొన్నారు.